## అర్జీల సమస్యల పరిష్కారం ముమ్మరం



**కలికిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
మండలంలోని 14 గ్రామపంచాయతీలలో గతంలో జరిగిన రీ సర్వేలో జరిగిన అవకతవకలపై వచ్చిన అర్జీల పరిష్కారాన్ని ముమ్మరం చేసినట్లు తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరీభాయ్ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 గ్రామ పంచాయతీల సమస్యలపై రైతులు అర్జీలు సమర్పించారు. అదే విధంగా సర్టిఫికెట్ల మంజూరు కోసం విద్యార్థుల నుంచి అర్జీలు రావడం జరిగింది. కొన్ని సమస్యలు అక్కడికక్కడే వీఆర్వోల సమక్షంలో పరిష్కరించి 1-బి, సర్టిఫికెట్లు రైతులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో గతంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని సదస్సులలో వచ్చిన అర్జీలలో సగం పైగా ఇప్పటికే పరిష్కరించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. మరికొన్ని సమస్యలు గ్రామాల్లో పర్యటించి రెవెన్యూ సిబ్బందిని తీసుకెళ్లి రైతుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. రైతులకు రెవెన్యూ సమస్యలుంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్, మండల సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు ఆదిలక్ష్మి, శిల్పకుమారి, శ్రీనివాసులు, ప్రసాద్‌రెడ్డి, నరేంద్రకుమార్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, సుల్తాన్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**సిద్దవటం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



సిద్దవటం బస్టాండులో సోమవారం ఉదయం గ్రామానికి చెందిన కమలకూరు రాజన్న (60) అక్రమ మద్యం అమ్మకాలు చేస్తుండగా స్థానిక పోలీసులకు సమాచారం రావడంతో అతనిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు చెప్పిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రమైన సిద్దవటం బస్టాండులో సిద్దవటం ఎస్సీ కాలనీకి చెందిన కమలకూరి రాజన్న అక్రమ మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించి 10 లిక్కర్ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ ముద్దాయిని విచారించగా అతనికి వారి కుటుంబ సభ్యులకు క్షయ వ్యాధితో సిబ్బంది పడి కూలి పనులకు పోలేక ఈ పని చేసుకుంటున్నామని తెలియజేసినట్లు తెలిపారు. పట్టుబడ్డ మద్యం ధర రూ.వెయ్యి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాబయ్య, సుబ్బరామచంద్ర పోలీసులు పాల్గొన్నారు.

## నేటి నుండి క్రీడా సాంస్కృతిక పోటీలు



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**
రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట లో ఉన్న వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం లో ఫిబ్రవరి 7న కళాశాల వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నుండి కళాశాలలో క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేట్ డిన్ ,డాక్టర్ పి టి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో క్రీడలను ప్రారంభించేందుకు యూనివర్సిటీ విసి డాక్టర్ గోపాల్ ఏపీ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ అనిమని రవి నాయుడు, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ హెగ్డే హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రారంభానికి యూనివర్సిటీ అధికారులు పిఎస్ఏ సూర్యకుమారి, డాక్టర్ నాయుడు, పీజీ డీన్ కేటి వెంకటరమణ, సి ఓ ఈ ప్రసన్న కుమార్, రిజిస్టర్ శ్రీనివాసులు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా ఏడు సంవత్సరాల తర్వాత డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో తొమ్మిది ఉద్యాన కళాశాలలు ఉన్నాయని ఈ కళాశాలలో వెంకట రామన్నగూడెం, అనంతరాజుపేట కళాశాలలో వి ఎస్ సి, ఎం ఎస్ సి, పి హెచ్ డి ఉద్యాన కోర్సులు నిర్వహిస్తున్నారని 3,000 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ కళాశాలల మధ్య కళాశాల అంతర్ కళాశాల క్రీడా సాంస్కృతిక పోటీలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు పది పోటీలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ క్రీడలు ఐదు అంశాలలో నిర్వహిస్తున్నట్లు ఇందులో క్రీడలు సాంస్కృతిక పోటీలు డాన్సులు, థియేటర్, లిటరరీ, ఫైనాట్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ డాక్టర్ సూర్య కుమారి, డాక్టర్ రూత్, డాక్టర్ సదరున్నీసా తదితరులతో పాటు కళాశాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## కాశినాయన క్షేత్ర అభివృద్ధికి పాటుపడండి

**బద్వేలు, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**
శ్రీ అవధూత కాశినాయన క్షేత్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి, జిల్లా అటవిశాఖాదికారి వినీత్‌కుమార్ లు కోరారు. సోమవారం జిల్లా అటవిశాఖాధికారిని రితేష్‌రెడ్డి కలసి కాశినాయన క్షేత్ర సమస్యను వివరించారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర మంత్రులను కలిసి వివరించడం జరిగిందని, మీరు కూడా కాశినాయన క్షేత్రంలో పనులు జరిగేలా సహకరించాలని కోరారు. గత కొద్ది రోజులుగా అటవిశాఖ ఉన్నతాధికారులు కాశినాయన క్షేత్రంలో పనులు జరగకుండా అడ్డుకున్నారని ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, జిల్లా అధికారులు స్పందించి త్వరగా పనులు జరిగేలా చూడాలని కోరారు. అలాగే లంకమల అభయారణ్యంలో రోడ్ల మరమ్మతులు చేసేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధిహామీ పనులపై సమీక్ష

**దువ్వూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**



స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్‌లో ఉపాధి హామీ పనులపై ఏపీడీ సుబ్బారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన పంచాయతీల వారీగా కూలీల సంఖ్య ఎంత ఉంది ఇంకా పెంచాలని తెలిపారు. అయితే మండలంలో వ్యవసాయ పనులు ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉపాధికి రావడం లేదని 15రోజుల అనంతరం కూలీల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. అందువల్ల ఉపాధి పనులు కొద్దికాలం వాయిదా వేసేందుకు ప్రయత్నాలు చేయాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సమీక్షలో ఏపీఓ వసంతకుమార్, ఈసీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు

**చిట్వేలి,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**
వసంత పంచమి సందర్భంగా స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి కి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు మృత్యుంజయ స్వామి,అమ్మవార్లకు అభిషేకం,మంగళ హారతి చేపట్టారు. వసంత పంచమి కావడంతో పెద్ద ఎత్తున పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అమ్మవారి సన్నిధిలో నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారిని శ్రీ భద్రకాళి అమ్మవారికి పలువురు మహిళలు ఒడి బియ్యం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

## రాష్ట్రపతిపై ఈ రకమైన భాష సరి కాదు

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఉద్దేశించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి) చైర్ పర్సన్ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షురాలు పి. పద్మావతి భాయ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభు కుమార్ లు అన్నారు. సోమవారం కడప బిజెపి కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత పదవిని అలంకరించిన గౌ.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను ఉద్దేశించి కాంగ్రెస్ చేసిన పేద వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ తన విభజన మనస్తత్వాన్ని ప్రదర్శించిందన్నారు. గిరిజన, దళిత, పేద వ్యతిరేక మనస్తత్వాన్ని ప్రతిభంబిస్తుందన్నారు. కాంగ్రెస్ 40 ఏళ్ల సుదీర్ఘ పాలనలో దేశ ప్రజలు నష్టపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల రామకృష్ణ పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

**మైదుకూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**
మైదుకూరు రిటైర్డ్ గవర్నమెంట్ సర్వసభ్య సమావేశము ప్రతి నెల ఐదవ తేదీన కడప రోడ్డు సాయినాధపురం ప్రాథమిక పాఠశాల యందు జరుగునని తెలియజేసిన చిగురుపాటి సుబ్బరాయుడు(ప్రెసిడెంట్), ఏవి రమణ (సెక్రెటరి), ఈ సర్వసభ్య సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రహదారి భద్రతపై క్విజ్ పోటీలు



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**
రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే తల్లి తండ్రులకు శిక్ష విధిస్తారని తెలిపారు. క్విజ్, ఇతర పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**గాలివీడు, ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):**



ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రముఖ వక్త డిజి రామమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గౌతం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలలో భాగంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ అయిన డిజి రామమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల ఆవరణంలో యాజమాన్యం షింటో ఇమ్మానుయల్, సైజుథామస్‌ల ఆధ్వర్యంలో వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ సరస్వతిదేవి అమ్మవారికి విశేషపూజలు నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వక్త రామమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. వ్యసనాలు అలవాటు చేసుకుంటే ఆనందం కాదని వివరించారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకొని కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడితే అదే ఆనందం అని వివరించారు. ప్రతి ఒక్కరూ కలలు కని అవి సాకారం చేసుకోవాలని వివరించారు. పదవ తరగతిలో మంచి మార్కులతో పాసైన విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధితో సహా అత్యున్నత డిగ్రీలు చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా సెక్రటరీల నియామకం

**మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా గ్రామసెక్రటరీలను నియమించడంపై బహుజన(బివైఎస్) ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ పంచాయితీ అడ్మినిస్టేట్ రూల్స్ ప్రకారం గ్రేడ్-4 పంచాయితీ సెక్రటరీలను స్థానిక మండలాల్లో సెక్రటరీలుగా నియమించరాదని, అదే విధంగా గ్రేడ్-5, గ్రేడ్-4 పంచాయితీ సెక్రటరీలను స్థానిక పంచాయితీల్లో సెక్రటరీలుగా నియమించకూడదని నిబంధనలు ఉన్నాయన్నారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అంకిశెట్టిపల్లె పంచాయితీకి అదే పంచాయితీకి చెందిన స్థానికురాలైన మంజులను సెక్రటరీగా నియామకం చేశారని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్, డిపిఓ, ఎంపిడిఓలకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు చేపట్టలేదన్నారు. ఇకనైనా అధికారులు విచారణ జరిపి సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ తాజ్‌మస్రూర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, చిరంజీవి, శ్రీధర్, ఆది, ఇమ్రాన్, శివకుమార్, హరి,వినయ్, వేణు, భానుప్రకాష్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ఫింఛన్ల పంపిణీలో నిమ్మనపల్లె మొదటిస్థానం

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



అన్నమయ్యజిల్లా నిమ్మనపల్లె మండలం ఫిబ్రవరి నెల మొదటి తేదిన 97శాతం ఫింఛన్లు పంపిణీ చేసి జిల్లాలో మొదటి స్థానం సాధించినట్లు ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి సోమవారం తెలిపారు. అదే విధంగా ఏపిలో అన్నమయ్యజిల్లా ఫిబ్రవరి నెలకు జిల్లా స్థాయిలో మొదటి స్థానం దక్కినట్లు ఆయన తెలిపారు.

### బిసి రాయితీ రుణాలకు ఆఖరితేది 7న

నిమ్మనపల్లె మండలంలో బిసిలకు ప్రభుత్వం అందించే రుణాలకు ఈనెల 7న ఆఖరి తేది కాగా ఆన్‌లైన్ ధరఖాస్తులచే అప్లై చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు. 45యూనిట్లుకుగానూ బిసిలకు 50శాతం రాయితీ ఉండగా, ఒకొక్క యూనిట్ రేటు రూ.2లక్షలు అన్నారు. కాపు సంఘానికి 50శాతం సబ్సిడీతో 14 యూనిట్లు మంజూరు యినట్లు తెలిపారు.

## ఎంఆర్‌సిలో రూటా క్యాలెండర్లు ఆవిష్కరణ

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో స్థానిక ఉర్దూ హైస్కూల్ సిబ్బంది సోమవారం ఎంఆర్‌సిలో ఎంఈఓలు పద్మావతమ్మ, నారాయణల ఆధ్వర్యంలో రూటా క్యాలెండర్లు, డెయిరీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూటా జనరల్ సెక్రటరీ నదీషా, అధ్యక్షులు మహబూబ్ అలీఖాన్, రాష్ట్ర అడిషనల్ ఫైనాన్స్ సెక్రటరీ నవాజ్‌ఖాన్, డివిజనల్ కన్వీనర్ అన్వర్‌అసాద్, ఎస్.ఇర్ఫాన్ మసూద్, ఖాదర్‌వల్లి, ఇర్షాద్, ముంతాజ్‌బాగేం, ముబీనాతాజ్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పరామర్శ

**పీలేరు, ఫిబ్రవరి 03 ప్రభాతవా!**



పీలేరు పట్టణంలోని అయ్యప్పరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు జగన్మోహన్రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈయనను పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోమవారం తన నివాసానికి చేరుకుని పరామర్శించారు.. ఆరోగ్యంపై పూర్తి వివరాలు కనుగొని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట వైకాపా మండల కన్వీనర్ దండు జగన్మోహన్రెడ్డి, సర్పంచి హబీబ్ బాషా, మాజీ ఎంపీపీలు పెద్దోడు, ఆనంద, కుప్పు, చక్రధర్, ద్వారకనాథరెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## గడువు లోగా ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

**కొండాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**



గడువు లోగా ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని మండల వ్యవసాయాదికారి ఎ.వి.రామాంజుల రెడ్డి తెలిపారు. కొండాపురం రైతు సేవ కేంద్రం2 లో సోమవారం మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.వి.రామాంజుల రెడ్డి మాట్లాడుతూ ఈ కేవైసి కూడా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. కొండాపురం మండలంలో రబీ సీజన్ కు సంబంధించి పంటలు సాగు చేసినటువంటి రైతులు ప్రతి రైతు తప్పనిసరిగా తమ రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా ఈ పంట యాప్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట ఆధారంగానే రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్, ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలు వర్తిస్తాయన్నారు. అలాగే ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతులకు అవసరమగు ఎరువులను కొరత లేకుండా చూడాలని అన్నారు. ఎరువులకు సంబంధించిన డబ్బులు ఇన్ టైంలో చెల్లించాలన్నారు కంది పంట 2024 ఖరీఫ్ లో సాగు చేసి ఈ పంటలో నమోదు చేసుకున్న రైతులు ని సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేయాలని, తద్వారా ప్రభుత్వ మద్దతు ధర తో కంది పంట కొనుగోలు చేస్తారని అన్నారు. పీఎం కిసాన్ కి సంబందించిన 5 వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు పోరు ప్రభుత్వానికి హెచ్చరిక

**పీలేరు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్తః**



ఫీజు పోరు ఉద్యమం ప్రభుత్వానికి హెచ్చరిక అని వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి శంకర చక్రధర్ అన్నారు. ఫీజు రీయంబర్సుమెంటు కోసం విద్యార్థులు 8 నెలలుగా ఎదురు చూస్తున్న ప్రభుత్వం స్పందన లేదని పెండింగ్లో ఉన్న రూ.3900 కోట్లు బకాయిలు వెంటనే చెల్లించాలనే డిమాండుతో ఈనెల 5న రాయచోటిలో జరిగే ఫీజు పోరుబాట విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం పీలేరులో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎంగా విద్య కోసం రూ.73వేల కోట్లు ఖర్చు చేయగా చంద్రబాబు ప్రభుత్వం వదిలేసి పోయిన రూ.1780 కోట్లు ఫీజు రీయంబర్సుమెంటు బకాయిలు చెల్లించారని ఆయన అన్నారు. గత ఏడాదిలో రూ.708కోట్లు విడుదల చేయగా ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో చెల్లింపులు నిలిచిపోయాయని ఆయన అన్నారు. దీనివల్ల కళాశాల యాజమాన్యం ఫీజు రీయంబర్సు మెంటు కోసం విద్యార్థులపై ఒత్తిడి తేవడంతో చదువులు కొనసాగించే పరిస్థితిలో విద్యార్థులు లేరన్నారు. ఇదే డిమాండుతో తలపెట్టబోయే ఫీజుపోరును విజయవంతం చేయాలన్నారు.

## అన్ని సంపదలలోకెల్ల విద్యా సంపద గొప్పది

**వేంపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**



తల్లి దండ్రులు తమ బిడ్డలకు డబ్బు, బంగారు, ఇల్లు, భూములు, స్థలాలు ఇలా ఇచ్చే అన్ని సంపదల కంటే విద్యా సంపద గొప్పదని, ఈ సంపదను తల్లి దండ్రులు తమ బిడ్డలకివ్వాలని రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో తలిశెట్టి సుబ్రమణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 77వ, తలిశెట్టి శేషమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల 55 వ వార్షికోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కొన్ని వందల కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని తలిశెట్టి కుటుంబీకులు పాఠశాల కోసం దానం చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమం లో స్థల దాతల కుటుంబీకులు, బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శివమునెమ్మ, బాలికల పాఠశాల ఇన్చార్జి హెడ్ మాస్టర్ శ్రీనివాసులు, సింగా రెడ్డి ము రెడ్డి, మండల విద్యాధికారులు రాజశేఖర్, నరసింహా రెడ్డి, నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి, పాత విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ తో రాష్ట్రానికి మరింత ఊరట

**వేంపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**



కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఏపికి మరింత ఊరట లభించిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2025 బడ్జెట్ లో ఏపికి దక్కిన కేటాయింపుల్లో ప్రముఖ మైనవని చెప్పారు. పోలవరానికి రూ 5936 కోట్లు గతంతో పోలిస్తే రూ 424 కోట్లు అదనంగా కేటాయించారని తెలిపారు. విశాఖ ఉక్కుకు సంబంధించి 202425 కేటాయింపులన్నీ రూ 620 కోట్ల రూపాయలు నుంచి రూ.8,622 కోట్లకు పెంచడంతో ఆయన హర్షం వ్యక్తంచేశారు. 2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు, ఇవి సాధించినందుకు కృషి చేసిన ఏపి సిఎం చంద్రబాబుకు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ యువ నాయకుడు నాగ మల్లికార్జున, సీనియర్ నాయకులు మహేష్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## చక్కటి జీవనశైలితో వత్తిడి దూరం

**కెవిపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



ఒత్తిడిని అధిగమించే మేలైన జీవనశైలిని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని రమేష్ రెడ్డి విద్యార్థులకు హితోపదేశం చేశారు. సోమవారం ఎపి బాలికల గురుకుల పాఠశాల పిలేరులో "ఒత్తిడి తో ప్రతికూల ప్రభావాలు" అంశముపై రమేష్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఒత్తిడికి లోనైతే అది చదువుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, మీలో సందేహాల మీ టీచర్స్ కి తెలిపి,ఫలితాల్ని అంచనా వేసుకోవాలని, సమయపాలన,ఉన్నతవిలువలు పెంచుకోవడం ,ఓర్పు నేర్పు, విద్యార్థి దశనుండే అలవర్చు కోవాలని, ఫలితంగా నిజజీవితంలో ఆందోళన, విసుగు, తలనొప్పి,అధిక రక్తపోటు,మధుమేహం, లాంటి సమస్యలు విద్యార్థికి దూరమవుతాయని విద్యార్థులకు వివరించి, చిరువ్యాధులకు చికిత్స చేసి మందులు పంచిపెట్టారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## తులసిరెడ్డికి ఘన స్వాగతం



**ఖాజీపేట, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**
మైదుకూరులో జరుగుతున్న కార్యక్రమ నిమిత్తమై వెళుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసీరెడ్డికి ఖాజీపేట-2 ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు, వైద్యులు డాక్టర్ ఫయాజ్ అధ్యక్షతన ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా తులసీ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈసారి కూడ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి, రాయలసీమకు, కడప జిల్లాకు అన్యాయం జరిగిందన్నారు. విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని, ఈ సారి బడ్జెట్‌లో కూడ దీని ప్రస్తావన లేదన్నారు. విభజన చట్టం ప్రకారం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి ఇవ్వాలని కానీ బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదన్నారు. అర్థాంతరంగా నిలిచిపోయిన కడప-రాయచోటి, మదనపల్లె-బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గంకు నిధులు కేటాయించలేదన్నారు. బడ్జెట్ సమావేశాలు ముగిసేలోగా వీటి కోసం ప్రయత్నం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఫయాజ్, హాజీగౌస్, ఇస్మాయిల్, ఆహ్మద్, నరసింహారెడ్డి, వెంకట్రామిరెడ్డి ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**ఖాజీపేట, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**



ఖాజీపేట మండల పరిధిలోని ఆంజనేయ కొట్టాలు పంచాయతీకి చెందిన కొత్త పుల్లూరు గ్రామంలో 10లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించదలచిన సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి దంపతులు మరియు భాస్కర్ రెడ్డి దంపతులు భూమిపూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి మాట్లాడుతూ సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి భూమిపూజ తన చేతుల మీదుగా జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని గుడి నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని త్వరితగతిన గుడి నిర్మాణం పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ట గావించి నిత్య పూజాదికాలు నిర్వహించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త పుల్లూరు గ్రామ ప్రజలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మేధా టాలెంట్ టెస్ట్‌లో విజేత విద్యార్థి




**ఖాజీపేట, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**
మైదుకూరు నియోజకవర్గ స్థాయిలో జరిగిన మేధా టాలెంట్ టెస్ట్‌లో ఖాజీపేటకు చెందిన విజేత హైస్కూల్ విద్యార్థి ద్వితీయ బహుమతి సాధించారు. సుమారు 1500మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా అందులో విజేత హైస్కూల్‌కు చెందిన విద్యార్థి బి.రవి కిరణ్ రెండవ బహుమతి సాధించడం జరిగింది. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మరియు విజయం సాధించిన విద్యార్థికి ప్రత్యేక శుభాకాంక్షలు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీదేవి తెలియజేశారు.

## ప్రతిభ టాలెంటో విద్యార్థులకు బహుమతులు



**మైదుకూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**
నియోజకవర్గస్థాయిలో పదో తరగతి విద్యార్థులకు మేధా విద్యా సంస్థల యాజమాన్యం ఆదివారం నిర్వహించిన ప్రతిభా పరీక్షలో శాంతినికేతన్ విద్యార్థిని పి.వి జోషిత ప్రథమ బహుమతి మరియు ఎం. శివరాఘవ తృతీయ బహుమతిని సాధించారు. వారి ప్రతిభను పాఠశాల కరస్పాండెంట్ మదన్ మోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు విద్యార్థులను అభినందిచారు.

## 42 యూనిట్లు మంజూరు

**బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**
బ్రహ్మంగారి మఠం మండలలో ఎనుకుబడిన తరగతుల వారికి 2024, 2025 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా కాపు తెల గ ఒంటరి వారికి ప్రభుత్వం కేటాయించిన బ్యాంకులో రుణాలు కొరకు యూనిట్లు మంజూరు బ్రహ్మంగారిమఠం మండలానికి 42యూనిట్లు మంజూరు అయినట్లు బ్రహ్మంగారిమఠం అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో, విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమారరంగయ్య ,ఏవో మల్లికార్జున రావు, సుజ నేంద్ర పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిత పబ్లిక్ పర్పస్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలి

**బద్వేలు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**
మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురైన సుమారు 70 సర్వే నెంబర్లలోని పబ్లిక్ పర్పస్ స్థలాలను, రస్తాలను స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ లిబరేషన్ నియోజకవర్గ కమిటీ జిల్లా నాయకులు చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన సోమవారం తన బృందంతో కలిసి మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడు తాను సంపాదించుకున్న మొత్తంలో కొద్దిగా మిగులుచుకుని కూడగట్టుకున్న సొమ్ముతో పాటు చిన్నపాటి స్థలం కొనుక్కొని అందులో చిన్న పాటి గూడు నిర్మించుకుంటే ఓర్వలేని కొందరి మాటలు విని తెలుసుకోకుండా ఏకపక్షంగా కూలతోయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత విలువైన రస్తా స్థలాలను స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి పేదలకు ఓ న్యాయం బలవంతులకు ఓ న్యాయం అనేలా కాకుండా న్యాయం అందరికీ సమానమనేలా వ్యవహరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చంద్రమోహన్ రాజు, జకరయ్య ఏరియా నాయకులు అనిల్, సంజీవ రాయుడు, కే బాబు, తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా వసంత పంచమి వేడుకలు

**బద్వేలు రూరల్, ఫిబ్రవరి 3 , ప్రభాతవార్త**
బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో గల సరస్వతి శిశు మందిరంలో సోమవారం వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. గత 15 సంవత్సరముల నుండి ఆనవాయితీగా వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతీ మాత పుట్టినరోజు కార్యక్రమాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యములో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బద్వేల్ ఖండ సంఘ చాలాక్ రామకోటి రాజు, సరస్వతి శిశు మందిరం గౌరవాధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కు మార్, కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్ది సుధాకర్ , సీనియర్ కమిటీ సభ్యులు, బోలా నారాయణ, పల్లంశెట్టి శ్రీనివాసులు, అంబవరం వెంకటేశ్వర్ రెడ్డి, తులసి వెంకట శివానంద, శిశుమందిర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, హైమావతి సుజినీ , సుగుణ, మతాజీలు పాల్గొన్నారు.

# సాహితీ టైల్స్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద యాంకర్ రష్మీ గౌతమ్





**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రాయలసీమలోని అత్యధిక విస్తీర్ణం లో డిస్నీ కలిగిన ఏకైక షోరూం సాహితి తాజ్ మహల్‌ను సోమవారం ప్రొద్దుటూరు పట్టణం రెండవ పట్టణ బైపాస్ రోడ్డులో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి జబర్దస్త్ యాంకర్ రష్మీ గౌతమ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాంకర్ రష్మి గౌతమ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో సాహితీ టైల్స్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన దం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రొద్దుటూరులో మూడు సార్లు పర్యటించానని ఇక్కడి ప్రజల అభిమానం మరువలేనిదని అన్నారు. మెట్రోపాలిటన్ నగరాలలో ఉండాల్సిన గృహ అవసరాలకు సంబంధించిన ఇంటీరియర్ పరికరాలు సాహితి టైల్స్ మాల్ లో లభ్యమవుతున్నాయని తెలిపారు. ధరల విషయంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా యాజమాన్యం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణ ప్రజలే కాకుండా చుట్టూ ప్రక్కల జిల్లాల ప్రజలు కూడా సాహితీ టైల్స్ మాల్ ను సందర్శించి తమకు అవసరమైన పరికరాలను కొనుగోలు చేయవలసిందిగా కోరారు. ప్రధానంగా ఇంటీరియలకు సంబంధించిన పరికరాలు వివిధ బ్రాండెడ్ కంపెనీల ఉత్పత్తులు కావడం నాణ్యతకు మారుపేరుగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా షోరూం ప్రోపరేటర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే రెండు అతిపెద్ద టైల్స్ మాల్లు రాజంపేటలో నిర్వహిస్తున్నామని ప్రొద్దుటూరు పట్టణంలో మూడవ అతిపెద్ద డిస్నీ టైల్స్ మాల్ ను స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి జబర్దస్త్ యాంకర్ కుమారి రష్మీ గౌతమ్ చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. మా దగ్గర అన్ని రకాల బ్రాండెడ్ కంపెనీల ఇంటీరియల్ పరికరాలు టైల్స్ తదితర వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంకర్ రష్మీ గౌతమ్ అభిమానులను తన హావ భావాలతో అలరించింది.

# జడ్పిటిసి ఇంటిపై దాడికి తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదు

**లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 03, ప్రభాత వార్త**

మండల పరిధిలోని జాండ్రపల్లిలో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ ఇంటిపై జరిగిన దాడికి తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదనల్లి లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యనమల మదనమోహన్, మండల టిడిపి సీనియర్ నాయకులు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధిపైన దృష్టి సారిస్తుంది కానీ ఎవరి పైన ఎటువంటి రాజకీయకక్షయ సాధింపు చేయదన్నారు. మాజీ ఎంపీపీ అంపాబత్తిన రెడ్డయ్య వారి కుటుంబ సభ్యులు దప్పేపల్లి గ్రామంలో చేసిన దౌర్జన్యాలు అన్ని ఇన్ని కావన్నారు. మహిళలను చూడకుండా ఇష్టానుసారం దుర్భాషలాడడం గడిచిన ఐదేండ్లలో అధికారం అహంకారంతో అక్రమ కేసులు బనాయించి ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. అంతేకాకుండా ఆయన కొడుకు ఆయనకు మండలంలో ఎన్నో వ్యక్తిగత శత్రువులు ఉన్నారని వారే ఈ దాడికి పాల్పడి ఉంటాన్నారు. గత ప్రభుత్వంలో గంజాయి,అక్రమ మద్యం,ఇసుక మాఫియా, బెట్టింగ్‌ను ప్రోత్సహించారన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో ప్రభుత్వ భూములు తోపాటు మధ్యతరగతి ప్రజల భూములను ఆక్రమించుకోవడం ప్రశ్నించిన వారిపై పోలీసుల ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు మీడియా ఎదుట వాపోయారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని డీటీకి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు గతంలో ఆయన చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని సమర్పించారు.

లక్కిరెడ్డిపల్లి మండలం మాజీ ఎంపీపీ వైసిపి నాయకుడు రెడ్డయ్య నుండి తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, ఎవరో గుర్తు తెలియని దాడులు తన ఇంటిపై దాడి చేస్తే, దానికి కారణం నేనే అంటూ నా తండ్రి అయిన పెద్ద అంకన్న పై అంపాబత్తిన రెడ్డయ్య విచక్షణ రహితంగా దాడి చేశాడని చంపుతాను



అంటూ బెదిరించడం చాలా సిగ్గుచేటని వెంటనే అతని పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా బాధ్యుడు ఎం. అంకన్న డిమాండ్ చేశారు. ఎవరో గుర్తు తెలియని దుండగులు వచ్చి రెడ్డయ్య ఇంటి పైన దాడి చేస్తే, మా నాన్న ఏదో జరుగుతుందని రెడ్డయ్య ఇంటి దగ్గరికి వెళ్ళగా అక్కడే ఉన్న రెడ్డయ్య నా తండ్రిని ఈ గొడవకు కారణం నీ కొడుకే అంటూ పెద్ద కర్ర తీసుకొని నా తండ్రి పై ఇష్టమొచ్చినట్లుగా విచక్షణ రహితంగా దాడి చేసి చంపుతానని బెదిరించడం చాలా హేయమైన చర్యని ఆయన వాపోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి యనమల మదనమోహన్, ఎర్రగుడి చంద్రశేఖర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు వెంకట్రామరాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, బాబుల్ రెడ్డి, అంజద్, సిద్దక వెంకట్రామిరెడ్డి, శంకరాపు జయరాం, ధర్మరాజు దేవానంద రెడ్డి, జనార్దన్‌రెడ్డి, గురుస్వామి వెంకటేష్, కృష్ణమోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, కావలి ఆంజనేయులు, యనమల విశ్వనాథ్, పకీరయ్య, మాండ్ల రామాంజనేయులు, మూగి వెంకటరమణ, అంకన్న, మసూద్, అమీర్, మల్లి, సుదర్శన్ బాబు, అచ్చిరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విమర్శలు చేయడం తగదు



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

వైయస్ కుటుంబంతో ఉండి వైయస్ కుటుంబం ద్వారా లబ్ధి పొంది గుర్తింపు తెచ్చుకున్న తూగుట్ల మధుసూధన్ రెడ్డి, వైఎస్ కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వైకాపా నాయకులు అన్నారు. పులివెందులలో సోమవారం వారు విలేకర్లతో మాట్లాడారు. నిజంగా అనాది కాలం నుంచే వైయస్ కుటుంబ సభ్యులు సర్పంచ్‌లుగా ఉన్నప్పటి నుంచి త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకూడదని తమ సొంత డబ్బులతో బోర్లు వేయడం, ఇంకా ట్రాక్టర్లతో నీటి టాంకర్ల దగ్గర నుంచి ఈ రోజు పులివెందుల పట్టణానికి ప్రధాన నీటి వనరుగా ఉన్న నక్కల పల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం వరకు వైయస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవే అన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. గతంలో ఒక చిన్న కేసు విషయంలో అప్పటి ఇన్స్పెక్టర్ దగ్గర కూర్చొని దాదాపు 350 మంది మా పార్టీ నాయకుల పై అక్రమ కేసులు బనాయించిన నువ్వు ఈ రోజు అక్రమ కేసుల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పట్టణం లో ఇప్పటికే మీరు చేస్తున్న నిర్వాకాల వల్ల ప్రజలు అసంతృప్తితో రగిలి పోతున్నారని త్వరలో ప్రజల ద్వారానే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలియచేశారు. కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మెన్ హాఫిజ్, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ సభ్యులు చంద్రమోళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, వైఎస్సార్సీ నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విఎస్ఎన్ సిద్ధార్థ విద్యార్థికి "లీడ్ ఛాంపియన్ షిప్ 2024"



**పీలేరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

పీలేరు విఎస్ఎన్ సిద్ధార్థ పాఠశాలలకు చెందిన చేతన్ విఖ్యాతి రెడ్డి ఢిల్లీలో నిర్వహించిన "లీడ్ ఛాంపియన్ షిప్ 2024 పురస్కారం" అందుకున్నాడు. సోమవారం పాఠశాలలో ఆ విద్యార్థికి అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి వై. లోకేశ్వర్ రెడ్డి లీడ్ ఛాంపియన్షిప్ 2024 ఈవెంట్లో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్న విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థుల ప్రతిభతో పాఠశాలకే గర్వ కారణమని కొనియాడారు. చేతన్ విఖ్యాతి రెడ్డి ఈ స్థాయికి చేరుకోడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులకు విద్యాసంస్థ యాజమాన్యురాలు వడ్లమూడి మాధవి లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆ తరువాత విద్యార్థికి శాలువా, ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపిక ,నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల యాజమాన్యాలు వడ్లమూడి మాధవి, విద్యార్థి తల్లిదండ్రులు గౌరీ, ద్వారక నాథ్, ఒలంపియాడ్ ప్రిన్సిపల్ సురేష్, ఉపాధ్యాయులు శ్రావణి, బాబురెడ్డి, రెడ్డీప్రసాద్, సి.ఆర్.పి జలకనూరి మురళీధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు అభివృద్ధికి పాటుపడండి

**బద్వేలు, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**

కడప అర్బన్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ చైర్మన్ రూపానందరెడ్డి బద్వేలుకు వచ్చిన సందర్భంగా టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి కలిశారు. వీరితో పాటు ఎల్ఎస్‌పీడ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, బద్వేలు పెద్ద చెరువు చిన్న తూము చైర్మన్ కొర్రపాటి సురేంద్రలు కలిసి ఆయనను సన్మానించారు. బద్వేలులో కుడా ఆధ్వర్యంలో అభివృద్ధికి పాటుపడేందుకు సహకరించాలని వారిని కోరారు. అనంతరం బద్వేలు పరిస్థితులపైచర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని, ప్రతి ఒక్కటి ప్రజలలోకి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు.కూటమి ప్రభుత్వం విజయవంతంగా పరిపాలన సాగిస్తుందన్నారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.

## శ్రీ సాయి వికాస్‌లో వసంత పంచమి వేడుకలు



**చిట్వేలి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ సాయి వికాస్ పాఠశాల నందు వసంత పంచమి వేడుకలను సోమవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. సకల విద్యాబుద్ధులకు మూలమైన సరస్వతి దేవిని ప్రత్యేక పూజలతో ప్రార్థించారు. నాలుగు సంవత్సరములు నిండిన తమ పిల్లలకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసాన్ని, అన్నప్రాసన చేయించారు. కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజున ఆమెను పూజించడం వల్ల వాక్శుద్ధి కలిగి,సద్బుద్ధినీ పొందుతారన్నారు.సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయన్నారు. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవతయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలను ప్రతి ఏడాది శ్రీ సాయి వికాస్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తిరుమల రెడ్డమ్మ, ప్రిన్సిపల్ షాజీ భాస్కర్, ఇంచార్జ్ మాధవి భోధనా సిబ్బంది, అర్చకులు అరవింద్ శర్మ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీ పరీక్షల్లో వశిష్ట విద్యార్ధుల ప్రతిభ



**సుండుపల్లి, పిబ్రవరి03, ప్రభాతవార్త:**

మండలం లోని వశిష్ట విద్యార్థులు విశ్వం ఎడ్యుటెక్ ల్యాబ్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ పోటీ పరీక్షల్లో అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం ఫస్ట్ ర్యాంక్ సాధించిన వశిష్ట పాఠశాల విద్యార్థులు 7వ తరగతి రయాన్ 8వ తరగతి జాస్మిత7వ తరగతి నవనీత్ 6వ తరగతి అప్సియా 5వ తరగతి ర్యాంకులు సుండుపల్లె చైతన్య పాఠశాల విద్యార్థులు బి విహాన్ రాజ్ అన్నమయ్య జిల్లా ఫస్ట్1వ తరగతి వృద్వి జిల్లా ఫస్ట్ 3వతరగతి రిషిత జిల్లా థర్డ్ 7వతరగతి ర్యాంకులు సాధించినట్లు రాష్ట్ర స్థాయి పరీక్షకు 5 మంది విద్యార్థులు ఎన్నికైనట్లు వశిష్ట మరియు చైతన్య పాఠశాల అధినేత కొండూరు రెడ్డయ్య రాజు తెలియజేశారు బ్యాంకులో సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయుల బృందంను ప్రత్యేకంగా అభినందించారు.

## రైతు సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**సిద్దవటం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

రైతు సేవా కేంద్రాలను బద్వేలు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. మండలంలోని మాచుపల్లి టక్కోలి రైతు సేవా కేంద్రాలను సోమవారం బద్వేలు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ పంట నమోదు 14వ తేదీ లోపు చేయించుకోవాలని కేంద్ర రాష్ట్ర పథకాలు వర్తించాలంటే ప్రతి ఒక్కరూ నమోదు ప్రక్రియ కొనసాగించాలని రైతు సేవా కేంద్రాలకు వచ్చే రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు, ఆకుల వంశీ, శివ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## జడ్పిటిసి ఇంటిపై దాడి చేసిన వారిని

# కఠినంగా శిక్షించాలి



**లక్కిరెడ్డిపల్లి : జనవరి 03 ప్రభాత వార్త**

లక్కిరెడ్డిపల్లె జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డయ్య ఇంటిపై దాడి చేయడం అమానుషం, సిగ్గుమాలిన చర్య అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలం జాండ్రపల్లిలో సోమవారం జెడ్‌పిటిసి రమాదేవి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డయ్య కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలసి శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. ఇంటిలో ధ్వంసం అయిన వస్తువులను, కాల్చివేసిన బుల్లెట్ బైక్ ను పరిశీలించారు. బాధిత కుటుంబానికి తోడుగా ఉంటామని, భయపడాల్సిన పని లేదని ఆయన భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిసి నాయకుడు అంపాబత్తిన రెడ్డెయ్య సుమారు 15 ఏళ్ళు సర్పంచ్‌గా, ఐదేళ్ల క్రితం ఎంపీపీగా, ప్రస్తుతం ఆయన సతీమణి రమాదేవి జెడ్‌పిటిసిగా కొనసాగుతున్నారన్నారు. వారి గ్రామంలో ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు సొంత నిధులు కలిపి గ్రామాబివృద్ధికి పరితపిస్తున్న వ్యక్తి మాజీ ఎంపిపి రెడ్డెయ్య అని అన్నారు. బీసీల రక్షణ చట్టం తెస్తామన్న కూటమి నాయకుల మాటలు ఏమయ్యాయి? ఇది భక్షక చట్టం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మహిళలపై దాడికి పాల్పడి, గ్రామంలో అలజడి సృష్టించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి సంఘటనలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సి పి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపుర కళసాల ప్రతిష్టాపన కార్యక్రమం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో సోమవారం టిటిడి డిప్యూటీ ఈవో వరలక్ష్మి ఆధ్వర్యంలో రాజగోపుర ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. టిటిడి ఆగమ అడ్వైజర్ శ్రీనివాస్ ఆచార్యులు, కృష్ణ ప్రసాద్ భట్టార్, కృష్ణరాజు, రమేష్, ధనుష్ స్వాములు యాగశాలలో మూలమూర్తి హోమాలు, ఆదివాస హోమాలు, పూర్ణాహుతి, చతుష్టార్చన, పంచ సయ్యాధివాసం, తత్వ వ్యాస హోమం, పురాణాది దశ వాయు న్యాస హోమం అనంతరం రాజగోపుర కళశాల ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణలు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, హరినామ సంకీర్తనల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఈ రాజగోపుర ప్రతిష్టాపన కార్యక్రమం తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని మారుమూల గ్రామాల్లోని ప్రజలు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు పొందారు.

## పంచముఖి విష్ణు గణపతి విగ్రహ ప్రతిష్ట

**స్వామిని దర్శించుకున్న జగన్మోహన్ రాజు**



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త**

రాజంపేట మండలం ఇసుకపల్లి రోడ్ లోని రాజీవ్ స్వగృహ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పంచముఖ విష్ణుగపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మూడు రోజులుగా జరుగుతున్న ఆలయ ప్రతిష్ట వేడుకలు సోమవారం స్వామి విగ్రహ ప్రతిష్టతో ముగిశాయి. బోయినపల్లి, ఇసుకపల్లి, ఇందిరమ్మ కాలనీ, తాళ్లపాక, సిద్దులపల్లె, తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాయుడు తదితర నేతలు ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజుకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. జగన్మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## చైతన్య స్వచ్ఛందసంస్థలో పంచమి వేడుకలు



**మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతిదేవి చిత్రపటం పూలమాలలతో అలంకరించి పూజలు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపి.ఆనందన్, ముత్తూ ఆంగ్లమాధ్యమ పాఠశాల హెచ్ఎం పట్నం గిరిజామ్మల్, ప్రిన్సిపాల్ కవితారాణిలు పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాఘమాసంలో వచ్చే పంచమిరోజు సరస్వతి దేవి పుట్టినరోజు అన్నారు. సకల విద్యారూపిని సరస్వతిదేవి కృపకటాక్షంలు అందరిపై ఉండాలని కోరామన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిటిఎం జాతరకు రండి

**మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**



రూరల్ మండలంలోని సిటిఎంలో జరిగే నల్లవీర గంగమ్మ జాతరతకు రండి అంటూ సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు సర్పంచ్ ఆనంద పార్ధసారధి, కమిటీ సభ్యులు విన్నవించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో గంగమ్మజాతరకు సంబంధించి ఆహ్వానపత్రికను అందజేశారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో తొలిజాతరగా ఈనెల 12నుంచి 16వరకు జరిగే అమ్మవారి జాతరకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12న అమ్మవారికి పంచాతాభివృబిసేకం, అమ్మవారి ఆలయ ప్రవేశం జరుగుతుందన్నారు. 13న సిద్దుల భుక్తి, అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. 14న రాత్రి తిరుణాల, అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. 15న పగలు తిరుణాల జరుగుతుందన్నారు. 16న దోపు తిరుణాల, ఎద్దులపరుష ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పారపట్ల ప్రభాకర్‌రెడ్డి, వెలుగుచంద్ర, పొగాకు వీరప్రతాప్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉషోదయ విద్యార్థులు



**యర్రగుంట్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు కడపలో ఆదివారం జరిగిన విశ్వం ఎడ్యుటెక్ సొల్యూషన్ అబకస్ కాంపిటీషన్‌లో జూనియర్ విభాగం చెందిన విద్యార్థిని ఆఫియా అంజుమ్, స్టార్ జూనియర్స్ విభాగంలో తన్విక మొదటి బహుమతులు గెలుచుకోవడమే కాకుండా ఈనెల 9 న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపిక కావడంతో కరస్పాండెంట్ శివ నారాయణ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలు పాఠశాలకు, బహుమతులు సాధించడానికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాల్లు పద్మజ, రజీయాలను కరస్పాండెంట్ తోటి ఉపాధ్యాయుల సమక్షంలో, విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో అభినందించడం జరిగింది.

## ఎర్రగుంట్లలో ప్రమా చికిత్స కేంద్రం సీజ్



**యర్రగుంట్ల, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):**

పట్టణంలో చట్ట విరుద్ధ పనులు చేస్తున్న ప్రథమ చికిత్స కేంద్రంను సీజ్ చేశామని పట్టణ వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు కడప డిఎంహెచ్ఓ ఆదేశానుసారం సోమవారం ఎర్రగుంట్ల పట్టణంలోని విజయ జ్యోతి ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశామన్నారు. చట్ట విరుద్ధంగా ఆర్ఎంపీలు ఇంజక్షన్ వేయకూడదని ఒకసారి నోటీసులు ఇచ్చినప్పటికీ మరలా పునరావృతం చేస్తున్నారని సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించగా ఇంజక్షన్ వేసినట్టు ఆధారాలు దొరకటం తో ప్రథమ చికిత్సా కేంద్రం సీజ్ చేయటం జరిగిందన్నారు. పట్టణం లో అన్ని ప్రథమ చికిత్సా కేంద్రాలకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుంటామని, చట్ట విరుద్ధంగా ఇంజెక్షన్లు వేస్తుంటే ఆ చికిత్స కేంద్రాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఓబులేసు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ కూరగాయలు



**సుండుపల్లి, పిబ్రవరి03ప్రభాతవార్త:**

మండలంలోని తిమ్మసముద్రం గ్రామం రైతు రెడ్డయ్య తానపోలం నందు కూరగాయలు ఈ రోజు ప్రకృతి వ్యవసాయసిబ్బంది ఎటిఎం మోడల్స్ లో టమోటా, వంగ, మిరప, బెండ, ముల్లంగి, కారట్, అలాగే ఆకు కూరలు, కొత్తిమీర, చిర్రాకు, పాలకు, చుక్కా కు, రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలును కూడా కొని, ఇతర రైతులకు స్టాల్ పెట్టి అమ్మడం జరిగింది. రైతు రెడ్డయ్య మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయం పండించిన కూరగాయలు తినడం వలన మనుషులకు ఎలాంటి జబ్బులు రావని తెలియజేసారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అన్నిరకాల కూరగాయలు పండించి అందరికి అందుబాటులో ఉంటాను అని తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు ఎమ్‌టిఎన్ఎఫ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**బద్వేల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

స్థానిక తెలుగుగంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు చదువుల తల్లి, అక్షరాల అధిదేవత, విద్యాధి దేవత, పుస్తకపానిని, జ్ఞానప్రదాయని, శ్రీ సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపల్ కిషోర్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మూడు సంవత్సరములు పైబడిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడానికి వేద పండితులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కిషోర్ సార్ విద్యార్థులను ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వసంత పంచమి పర్వదినం మాఘమాసం శుక్లపక్ష పంచమి రోజున ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటామని, అక్షరము అంటే నాశనం లేనిదని, మనం సంపాదించే సంపదల్లో ఏదైనా నశిస్తుంది కానీ అక్షర సంపద విద్యాసంపద నశించదని, నారాయణ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు నేడు అత్యున్నతమైనటువంటి స్థానాల్లో ఉన్నారని తెలియజేస్తూ సకల విద్యా స్వరూపిణి సరస్వతీదేవి కృపా కటాక్షములు అందరిపై ఉండాలని తెలియజేశారు. తొమ్మిదో తరగతి మరియు పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సరస్వతి దేవి మరియు ఉపాధ్యాయుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్, ప్రిన్సిపాల్ కిషోర్, అకాడమిక్ డీన్, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ పురస్కార ప్రధాన సభ





**బద్వేల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాంస్కృతిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు సంబంధించిన ..లలిత కళాభిరామపించము సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ గొల్లపల్లి జయన్న నిర్వహించిన 20వ వార్షికోత్సవ పురస్కార ప్రధాన సభ హైదరాబాదు రవీంద్రభారతిలో రెండవ తేదీ ఆదివారం సాయంత్రము జరిగినది. ఇందులో భాగంగా బద్వేలు శ్రీ బద్దెన కళాపీఠం ప్రధాన కార్యదర్శి బలపనూరు శంభూ ప్రసాద్‌కి సాంస్కృతిక సేవ విభాగంలో వారు చేసిన సేవలను గుర్తించి లలిత కళాభిరామ పింఛం వారు ఆత్మీయ పురస్కారం అందచేసారు. దూరదర్శన్ ప్రముఖులు ఓలేటి పార్వతీశం సభాధ్యక్షులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చాలామంది ప్రముఖులు అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా శంభూ ప్రసాద్ మాట్లాడుతూ తను చేసిన సేవలను ఆ సంస్థ గుర్తించినందుకు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ధన్యవాదాలు తెలుపుతూ మరింత బాధ్యతను పెంచిందని తెలియజేశారు.